# సమీక్షలోని అన్ని పాఠాలు

## పాఠం 1 సమీక్ష

(1) ఆరాధన అంటే ఏమిటి?

- ఆరాధన అనగా గౌరవముతో అప్పగించుకొనుట (ప్రకటన గ్రంథం 4:10-11).
- ఆరాధన అనగా సేవ (రోమా 12:1).
- ఆరాధన అనగా స్తోత్రము (కీర్తనలు).
- ఆరాధన అనగా సహవాసము (అపొస్తలుల కార్యములు 2:42).
- ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నది (యాకోబు 1:26-27).

(2) ఆరాధన ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?

- ఆరాధనలో మనము దేవుని చూస్తాము (యెషయా 6:1-8).
- ఆరాధనలో మనలను మనము చూచుకొని మార్పుచెందుతాము (యెషయా 6:1-8).
- ఆరాధనలో మనము మన లోకమును చూస్తాము (యెషయా 6:1-8).
- ఆరాధించుటకు విఫలమగుట మనలను దేవుని నుండి దూరము చేస్తుంది (రోమా 1:18-25).

(3) ఆరాధనకు లక్ష్యములు:

- ఆరాధనలో, మనము దేవుని కలుసుకుంటాము.
- ఆరాధనలో, మనము క్రైస్తవ ప్రవర్తనను అలవరచుకుంటాము.
- ఆరాధనలో, మనము క్రైస్తవ సమాజమును నిర్మిస్తాము.

(4) ఏ ఆరాధన దేవునికి యుక్తమైనది?

- యుక్తమైన ఆరాధన దేవుని మీద దృష్టిపెడుతుంది (ప్రకటన గ్రంథం 4).
- యుక్తమైన ఆరాధన దేవునికి చెందవలసిన మహిమను చెల్లిస్తుంది (కీర్తనలు 96:7-8).
- యుక్తమైన ఆరాధన అనగా ఆత్మతోను సత్యముతోను ఆరాధన (యోహాను 4:23-24).

## పాఠం 2 సమీక్ష

(1) దేవుని గూర్చి మనకున్న అవగాహన ఆరాధన చేయుటకు ప్రాముఖ్యమైయున్నది, ఎందుకంటే దేవుని గూర్చిన ఒక సరికాని అభిప్రాయము సరికాని ఆరాధనలోనికి నడిపిస్తుంది.

(2) ఆరాధన అనునది దేవుని మీద దృష్టిపెట్టాలిగాని, మన ఆరాధన అనుభవము యొక్క నాణ్యత మీద కాదు.

(3) ప్రకటన గ్రంథము పరలోక ఆరాధనకు ఒక చిత్రమును అందిస్తుంది:

- పరలోక ఆరాధన సర్వాధికారి, పరిశుద్ధుడు, మరియు నిత్యుడైన సృష్టికర్త యొక్క ఆరాధన అయ్యున్నది.
- పరలోక ఆరాధన విమోచకుని యొక్క ఆరాధన.
- పరలోక ఆరాధన రాజు యొక్క ఆరాధన.
- పరలోక ఆరాధన జయించు పెండ్లికుమారుని యొక్క ఆరాధన.

(4) 15వ కీర్తన ఆరాధకుల కొరకు దేవుడు నియమించిన అర్హతలను సంగ్రహించు ఆరాధన కీర్తన అయ్యున్నది. నిజమైన ఆరాధకులు:

- దేవుని భయము తెలిసినవారు.
- వినయముతో ఆరాధిస్తారు.
- దేవుని కృపను వేడుకచేసుకుంటారు.
- దైవికమైన జీవితములను జీవిస్తారు.
- సమాజముతో సరియైన సంబంధము కలిగి జీవిస్తారు.
- భద్రత మరియు ఆశీర్వాదమును గూర్చి దేవుడు చేసిన వాగ్దానమును స్వీకరిస్తారు.

## పాఠం 3 సమీక్ష

(1) మనము ఆరాధించు విధానమును దేవుడు పట్టించుకుంటాడు ఎందుకంటే:

- మనము ఆరాధించు విధానము దేవుని గూర్చి మనకున్న అవగాహనను ప్రభావితము చేస్తుంది.
- మనము ఆరాధించు విధానము మనము ఎందుకు ఆరాధించుచున్నామో చూపుతుంది.

(2) ఆరాధన అనగా సంబంధము – దేవునితో నడచుట.

- ఆదాము హవ్వల కొరకు ఆరాధన మాధ్యమములను దేవుడు ఇచ్చాడు.
- అబ్రాహాము కొరకు ఆరాధనను సాధ్యపరచుటకు దేవుడు మొదటి అడుగు వేశాడు.
- దేవుని కృప యాకోబు ఆరాధనను సాధ్యపరచింది.
- మనము దేవునితో నడచినప్పుడు, మన జీవితములు మార్చబడతాయి.

(3) ఆరాధన విధేయతతో ఆరంభమవుతుంది.

- ఆరాధన కేవలం ఒక భావన లేక భావోద్వేగము మాత్రమే కాదు.
- ఆరాధన దేవుని ఆజ్ఞలకు క్రియాత్మక స్పందన అయ్యున్నది.
- దేవునికి విధేయత చూపుట ఆయనతో మన సంబంధమును బలపరుస్తుంది.

(4) ఆరాధనలో ఆచారము కూడా ఉంటుంది (పాత నిబంధన బలులు).

- బలులు దేవునికి సంపూర్ణ సమర్పణను సూచించాయి (రోమా 12:1).
- దేవుడు తన సన్నిధినిచ్చి నిజమైన ఆరాధనను గౌరవించాడు (2 దినవృత్తాంతములు 5)
- బహిరంగ ఆచారము అనునది విధేయతగల హృదయములో నుండి పుట్టాలి.

(5) ఆరాధనలో స్తుతి (కీర్తనలు) భాగమైయున్నది.

- ఆరాధనలో స్తుతి భాగమైయున్నదని కీర్తనల గ్రంథము చూపుతుంది.
- ఆరాధనలో విలాపము భాగమైయున్నదని కీర్తనల గ్రంథము చూపుతుంది.

(6) ఆరాధనలో ప్రకటన (ప్రవక్తలు) భాగమైయున్నది.

- ఆరాధన అంటే కేవలం స్తుతి మాత్రమే కాదు; అది సత్యమును ప్రకటించుట కూడా అయ్యున్నది. ప్రసంగము ఆరాధన అయ్యున్నది.
- వాస్తవికతలేని ఆచారము ఆరాధన కాదని ప్రవక్తలు బోధించారు.
- నిజమైన ఆరాధన మన నుండి ఉత్తమమైనదానిని కోరుతుందని ప్రవక్తలు బోధించారు.
- నిజమైన ఆరాధనలో జీవితమంతా భాగమైయున్నదని ప్రవక్తలు బోధించారు.

## పాఠం 4 సమీక్ష

(1) ఆరాధన యేసు క్రీస్తులో నెరవేర్చబడుతుంది అని సువార్తలు చూపుతున్నాయి:

- యేసు ఆరాధనకు ఒక మాదిరిని చూపాడు.
- అబద్ధ ఆరాధన కొరకు కలిగిన శోధనను యేసు తిరస్కరించాడు.
- ప్రార్థన యొక్క ప్రాముఖ్యతకు యేసు మాదిరిని చూపాడు.
- నిత్యత్వము అంతటా యేసు ఆరాధించబడతాడు.

(2) ఆరాధన మరియు సువార్త ప్రకటన మధ్య ఉన్న సంబంధమును అపొస్తలుల కార్యములు చూపుతుంది.

- నిజమైన ఆరాధన సువార్త ప్రకటనను ప్రేరేపిస్తుంది.
- ప్రభావవంతమైన సువార్త ప్రకటన ఆరాధకులను సృష్టిస్తుంది.
- సువార్త ప్రకటనలోనికి నడిపించని ఆరాధన స్వార్థపు ఆరాధన అవుతుంది.

(3) పత్రికలు ఆదిమ సంఘములో ఆరాధనలోని ప్రాముఖ్యమైన మూలకములను చూపుతాయి. ఆదిమ సంఘ ఆరాధనలో ఇవి భాగమైయుండినవి:

- లేఖన పఠనం
- వాక్యమును ప్రకటించుట
- బహిరంగ ప్రార్థన
- పాటలు
- అర్పణలు
- బాప్తిస్మము
- ప్రభువు బల్ల

(4) ఆరాధన దేవుని ఘనపరచుట అయ్యున్నది అని ప్రకటన గ్రంథము చూపుతుంది.

- ఆరాధన ఆరాధకుని దీవిస్తుంది, కాని ఇది ఆరాధన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము కాదు.
- ఆరాధన యొక్క ప్రాథమిక ఉద్దేశ్యము దేవునికి మహిమను తెచ్చుట అయ్యున్నది.
- మనము చూచు లోకము అంతిమ వాస్తవికత కాదు అని పరలోక ఆరాధన జ్ఞాపకము చేస్తుంది.

## పాఠం 5 సమీక్ష

(1) ఆదిమ సంఘములో:

- ఆరాధన అనాధికారికముగా మరియు సన్నిహితముగా ఉండేది.
- ఆరాధన సామన్యుల పాలుపంపులను ఉద్ఘాటించింది.
- ఆరాధనలో జీవితమంతా భాగమైయుంటుంది.

(2) మధ్య యుగముల ఆరాధనలో:

- ఆత్మీయత కంటే సౌందర్యము ప్రాముఖ్యమైయున్నది.
- ప్రజలు కూడికలను అర్థము చేసుకోలేకపోయారు.
- ప్రజలు కేవలం వీక్షకులుగా ఉండేవారుగాని, క్రియాత్మకముగా ఆరాధించేవారు కారు.
- సువార్త స్థానమును ఆచారములు తీసుకున్నాయి.

(3) సంస్కరణ కాలములో:

- ఆరాధన విశ్వాసి యొక్క యాజకత్వమును వ్యక్తపరచింది.
- ఆరాధన ప్రజల భాషగా ఉండినది.
- లూథర్, కెల్విన్, మరియు ప్యూరిటన్లు ఆరాధనలో ఆచారము యొక్క పాత్రకు అసమ్మతి తెలిపారు.

(4) సంస్కరణ కాలము తరువాత స్వతంత్ర సంఘములలో:

- ప్రసంగము కేంద్రముగా ఉండినది.
- సంఘముగా పాలుపంచుకొనుట ప్రాముఖ్యముగా ఉండేను.
- విశ్వాసి యొక్క యాజకత్వము అను సిద్ధాంతము ప్రాముఖ్యమైయున్నది.
- ఆరాధన అంతా ప్రజల భాషలో ఉండేది.
- తీవ్రమైన వ్యక్తివాదము అపాయమైయున్నది.

(5) ఆదిమ మెథడిస్ట్ ఆరాధన ఇవి ఉండేవి:

- ప్రసంగము మీద ఉద్ఘాటన
- తరచుగా ప్రభువు బల్లలో పాలుపంచుకొనుట మీద ఉద్ఘాటన
- పాటలు పాడుట మీద ఉద్ఘాటన
- చిన్న సమూహముల మీద ఉద్ఘాటన
- సామూహిక ఆరాధన మీద ఉద్ఘాటన
- సువార్త ప్రకటన మీద ఉద్ఘాటన

(6) ఆదిమ అమెరికాలో ఆరాధన:

- సువార్త ప్రకటనలో వ్యక్తిగత పాలుపంపులు మరియు ఆసక్తి పెంపొందింపజేయబడింది
- కొన్నిసార్లు సిద్ధాంతిక నిజాయితీని పణంగా పెట్టు వ్యక్తిగత అనుభవము ఉద్ఘాటించబడింది

(7) నేడు మన ఆరాధన దేవుని గూర్చి మన నమ్మకములను మరియు మనము ఆయనతో అనుబంధపరచుకొను విధానమును ప్రతిబింబిస్తుంది.

## పాఠం 6 సమీక్ష

(1) సంగీతము మన ఆరాధనలో ప్రాముఖ్యమైయున్నది

- బైబిలులోని ఆరాధనలో సంగీతము ప్రాముఖ్యమైయుండినది కాబట్టి.
- విశ్వాసి యొక్క యాజకత్వము అను వేదాంతశాస్త్ర నియమమును అది వ్యక్తపరుస్తుంది కాబట్టి.
- సంఘము యొక్క ఐక్యత అను వేదాంతశాస్త్ర నియమమును అది వ్యక్తపరుస్తుంది కాబట్టి.

(2) సంగీతము

- మనస్సుతో మాట్లాడుతుంది కాబట్టి మనము పాడు సందేశము వాస్తవమైయుండాలి.
- హృదయముతో మాట్లాడుతుంది మరియు భావనలను తాకుతుంది.
- శరీరముతో మాట్లాడుతుంది కాబట్టి హేయమైన అలవాట్లకు అనుగుణంగా ఇది ఉండకూడదు.
- చిత్తముతో మాట్లాడుతుంది మరియు స్పందనను కోరుతుంది.
- సంపూర్ణ వ్యక్తితో మాట్లాడుతుంది. సత్యమును బోధించినప్పుడు ఇది విలువైనది అవుతుంది మరియు అబద్ధ బోధను బోధించినప్పుడు భయానకమవుతుంది.

(3) ఆరాధన సంగీతము కొరకు లేఖన నియమములలో ఇవి భాగమైయున్నవి:

ఆరాధన సంగీతములోని మాటలు సత్యమును స్పష్టముగా తెలియపరచాలి.

ఆరాధన సంగీత శైలులు భిన్నముగా ఉండవచ్చు. పౌలు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను గూర్చి మాట్లాడుతున్నాడు. ఆరంభ దినముల నుండే, సంఘము భిన్నమైన సంగీతమును పాడింది.

ప్రతి శైలి ప్రతి సందర్భము కొరకు తగినది కాదు. "నా సాంస్కృతిక నేపథ్యములో, ఈ సంగీత శైలి దేవుని మహిమపరుస్తుందా?" అని మనము ప్రశ్నించాలి.

(4) సంగీతము మూడు రకముల శ్రోతలతో మాట్లాడాలి:

- సంగీతము దేవుని స్తుతించాలి.
- సంగీతము సంఘమునకు సత్యమును ప్రకటించాలి.
- సంగీతము లోకమునకు సువార్తను ప్రకటించాలి.

(5) సంఘ సంగీతము కొరకు నియమాలు ఏవనగా:

- సంఘములో అత్యంత ప్రాముఖ్యమైన సంగీతము సంఘముగా కలిసి పాడుట.
- సంగీతము పాటలోని మాటలకు అనుగుణంగా ఉండాలి.

## పాఠం 7 సమీక్ష

(1) మన ఆరాధనలోని ప్రతి భాగములో లేఖనమును చేర్చుట ద్వారా మనము ఆరాధనలో లేఖనమును కేంద్రముగా చేయవచ్చు.

(2) లేఖనము ఆరాధనలో కేంద్రముగా ఉన్నది కాబట్టి, దానిని స్పష్టముగా, వ్యక్తపరచు విధముగా, మరియు అధ్యయనమును తాజాగ ఉంచునట్లు విభిన్నమైన రీతిలో మనము చదవాలి.

(3) ప్రసంగము ఆరాధనలో భాగమైయున్నది కాబట్టి:

- ప్రసంగము కొరకు జాగ్రత్తగా సిద్ధపడుట అవసరమైయున్నది.
- ప్రసంగము సంఘ ప్రజల నుండి ప్రతిస్పందనను కోరుతుంది.
- ప్రసంగము ప్రసంగీకుని నుండి ప్రత్యుత్తరమును కోరుతుంది.
- ప్రసంగీకుడు పరిశుద్ధాత్మతో నింపబడాలి.

(4) బహిరంగ ఆరాధనలో ప్రార్థనను అర్థవంతమైన భాగముగా చేయుటకు ఆచరణాత్మక మార్గములు:

- మీ వ్యక్తిగత ప్రార్థనా జీవితమును బలపరచుకోండి.
- ఎలా ప్రార్థించాలో నేర్చుకోండి.
- లేఖనములోని మాటలను ప్రార్థించండి.
- దేవునితో సహవాసము చేయుట మీద దృష్టిపెట్టండి.
- మీ ప్రాధాన్యతలను దేవుని ప్రాధాన్యతలతో అనుసంధానము చేయండి.
- దేవునితో మాట్లాడండి, సంఘ ప్రజలతో కాదు.

(5) కానుక ఆరాధనలో భాగమైయున్నది కాబట్టి:

- ఇచ్చుట అనునది భయము ద్వారాగాక, కృప ద్వారా పురికొల్పబడాలి.
- ఇచ్చుట అనునది ప్రతిఫలము కొరకుగాక, ప్రేమ ద్వారా పురికొల్పబడాలి.
- ఇచ్చుట అనునది పిసినారితనముతో గాక, ఔదార్యముతో నిండియుండాలి.
- ఇచ్చుట అనునది గర్వముతో గాక, తగ్గింపు ద్వారా పురికొల్పబడాలి.
- మనము కానుకలను సేకరించు విధానం ఆరాధన ఆత్మకు తోడ్పడాలి.

(6) ప్రభువు బల్ల

- వెనుదిరిగి క్రీస్తు మరణమును చూస్తుంది.
- క్రీస్తు రాకడ కొరకు ఎదురుచూస్తుంది.
- యోగ్యమైన రీతిలో దీనిని ఆచరించాలి.
- పవిత్రమైన మరియు సంతోషకరమైన రీతిలో దీనిని ఆచరించాలి.
- సంఘము యొక్క ఐక్యతను ప్రతిబింబించు విధముగా దీనిని ఆచరించాలి.

## పాఠం 8 సమీక్ష

(1) ఒక ఆరాధన కూడిక కొరకు మనము ఎలా సిద్ధపడతాము?

- దేవునితో సమయము గడుపుతూ ఆరాధన నాయకుడు సిధపడుటతో ఆరాధన కూడిక కొరకు సిద్ధపాటు ఆరంభమవుతుంది.
- ప్రణాళికను సిద్ధపరచుటకు ఒక పద్ధతి ఆరాధన కూడిక కొరకు క్రమమును అందించుటలో సహాయపడుతుంది.
- ఆరాధన కూడిక కొరకు అంశము ఒక ముఖ్య సందేశమును అందించుటలో సహాయపడుతుంది.
- సంపూర్ణ సంఘమునకు సంపూర్ణ సువార్తను మన ఆరాధన ప్రకటించునట్లు సమతుల్యత చూస్తుంది.
    - సమతుల్యమైన ఆరాధన మన మధ్య దేవుని ఔన్నత్యమును మరియు దేవుని సన్నిధిని రెంటిని చూపుతుంది.
    - సమతుల్యమైన ఆరాధన సమోహికమైనది మరియు వ్యక్తిగతమైనది.
    - సమతుల్యమైన ఆరాధనలో సుపరిచితమైన మరియు నూతనమైన విషయములు భాగమైయున్నవి.
- ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుటలో సంఘ నాయకత్వ బృందం అంతా భాగమైయుండాలి.
- ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచుట సుదూర భవిష్యత్తు మీద దృష్టిపెట్టాలి.
- ఆరాధన మనలను గూర్చినది కాదు కాబట్టి ఒత్తిడి లేకుండా మనము ప్రణాళికను సిద్ధపరచవచ్చు; ఆరాధన దేవుని గూర్చినది.

(2) ఆరాధన కూడికను నడిపించుటలో ప్రాముఖ్యమైన విషయము ఏమిటి?

- ఆరాధనలో అత్యంత ప్రాముఖ్యమైన వీక్షకుడు దేవుడు.
- సంఘ ప్రజలు, ఆరాధన నాయకులు, మరియు దేవుడు అందరు ఆరాధన కూడికలో పాలుపంచుకుంటారు. నాయకులు వీక్షకుల కొరకు ఆరాధనను ప్రదర్శించరు.
- ఆరాధన నాయకుడు ఆరాధించాలి. అతడు మాదిరికరముగా నడిపించాలి.
- ఆరాధన నాయకుడు ప్రోత్సహించువానిగా ఉండాలిగాని, ఖండించువానిగా కాదు.
- ఆరాధన నాయకుడు నడిపించాలిగాని, నియంత్రించకూడదు.
- ప్రకటనలను వీలైనంత తక్కువ ఆటంకము కలిగించు విధముగా చేయాలి.
- ఆరాధన కొరకు ప్రణాళికను సిద్ధపరచిన తరువాత, ఆయనకు నచ్చిన విధముగా మన కూడికలలోనికి ప్రవేశించుటకు మనము దేవునికి అవకాశం ఇవ్వాలి.

## పాఠం 9 సమీక్ష

(1) ఆరాధన మరియు సంస్కృతి

- ఆరాధన శైలులను సమీక్షించునప్పుడు, మనము సంస్కృతిని మరియు లేఖనమును సందిగ్ధతలో పెట్టకూడదు.
- మన సంస్కృతి లేఖనమునకు విరుద్ధముగా ఉన్నప్పుడు, మనము మన సంస్కృతి యొక్క ఆకాంక్షలకు బదులుగా లేఖనములోని ఆజ్ఞలకు లోబడాలి.
- లోకమునకు సువార్త ప్రకటించుటకుగాను, మన ఆరాధన మన సంస్కృతితో ప్రభావవంతమైన రీతిలో ఎలా మాట్లాడగలదు అని మనము ప్రశ్నించాలి.

(2) స్థానిక సంఘ ఆరాధన మరియు చుట్టు ఉన్న సంస్కృతి మధ్య ఉన్న సంబంధమును అర్థము చేసుకొనుటలో మూడు ప్రశ్నలు మనకు సహాయపడతాయి:

- ***ఇక్కడ ఎవరు ఉన్నారు?*** సంఘములో భాగమైన సంఘ ప్రజల వైపుకు చూస్తుంది.
- ***ఇక్కడ ఎవరు ఉండేవారు?*** సంఘ స్వాస్థ్యమును చూస్తుంది.
- ***ఇక్కడ ఎవరు ఉండాలి?*** మనము చేరుటకు పిలువబడిన సమాజమును చూస్తుంది.

(3) మన సాంస్కృతిక గుర్తింపుకు సంగీతము కేంద్రమైయున్నది కాబట్టి, సంఘములు బైబిలానుసారమైన నమ్మకమైన మరియు సాంస్కృతికముగా సున్నితమైన సంగీతమును ఎన్నుకోవాలి.

(4) చప్పట్లు కొట్టుట ఆరాధనలో భాగము అయితే, మనము ఇలా ప్రశ్నించాలి, "నా చప్పట్లు దేవుని స్తుతించుట ద్వారా పురికొల్పబడినవా, లేక ప్రదర్శించిన వ్యక్తిని ప్రశంసించుటకు పురికొల్పబడినవా?"

(5) మనము చప్పట్లు కొట్టుట ప్రత్యేకమైన పాటకు ప్రతిస్పందనగా అయితే, మనము ఇలా ప్రశ్నించాలి, "నా ప్రశంస దేవుని స్తుతించుట ద్వారా పురికొల్పబడిందా, లేక ప్రదర్శించిన వ్యక్తిని ప్రశంసించుటకు పురికొల్పబదిందా?"

(6) మనము పిల్లలను మరియు యౌవ్వనులను పెద్దల కూడికలో ఉంచితే, అన్ని వయస్సులతో మాట్లాడు ఆరాధనను మనము సిద్ధపరచాలి.

(7) పిల్లలు మరియు యౌవ్వనుల కొరకు వేర్వేరు కూడికలు ఉంటే, కూడికలు వినోదముగాగాక ఆరాధనగా ఉండునట్లు మనము చూడాలి.

(8) మనము ఆరాధనలో భావనను అతిగా-ఉద్ఘాటించకూడదు మరియు తిరస్కరించకూడదు.

**పాఠం 10 సమీక్ష**

(1) సమూహిక ఆరాధన ఆదివారమున జరుగుతుంది; ఆరాధన జీవనశైలి అనుదినము కనబడుతుంది. ఆరాధన యొక్క బైబిలు అభిప్రాయములో ఈ రెండు ప్రాముఖ్యమైనవే.

(2) నిజమైన ఆరాధన మనము దేనికి నిజముగా విలువనిస్తామో చూపుతుంది.

(3) నిజమైన ఆరాధన మనము విలువనిచ్చుదానిని మార్చుతుంది.

(4) ఆరాధన జీవనశైలి అనగా దేవుని మహిమ కొరకు జీవించుట. అనగా మన జీవితమంతటికి దేవుడు కేంద్రముగా ఉంటాడు అని అర్థం.

(5) ఆరాధన జీవనశైలి కొరకు బైబిలు మాదిరిని రోమా 12:2లో చూడవచ్చు, దానిలో ఇవి భాగమైయున్నవి

- ప్రతికూల విషయము: “ఈ లోక మర్యాదను అనుసరింపక.”
- అనుకూల విషయము: “మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.”